క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ రెడ్డి, పలుసం సతీష్, నోముల నరేందర్, సత్యనారాయణ, మాసంపెల్లి శ్రీరాములు, సల్ల మచ్చగిరి, సింగనబోయిన నరసింహ, బెల్లి లింగయ్య, బట్టు సాయి, బట్టు నరేష్, బాదే సురేష్, బట్టు శ్రావణ్, మునగాల నరేష్, మొగిలిపాక యాదయ్య, బట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వలిగొండ : మండలంలోని లోతుకుంట మూసీ పరివాహక ప్రాంతం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి వలిగొండకు చెందిన ఉందాడి ఆంజనేయులుకు చెందిన ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై మహేందర్ తెలిపారు.

జూనియర్ కళాశాల ప్రవేశాలకు ఆహ్వానం

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జూనియర్ కళాశాల ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సిల్వేరు మహేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరం ఎంపీసీ 40, బైపీసీ 40, సీఈసీ 40, ఎంఈసీ 40 సీట్లకు నోటిఫికేషన్ జారయ్యిందన్నారు. 10వ తరగతి పాసైన విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల 31తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాతుల జలకాలాట..



ముక్తాపూర్ వద్ద కాలువ నీటిలో బాతులు

భూదాన్‌పోచంపల్లి : ఎండలు మండుతున్నాయి. పశు పక్షాదులు ఎండలకు బయటకు రాలేక.. వేడిమి భరించలేక తల్లడిల్లిపోతున్నాయి. అయితే మండలానికి ఇతర జిల్లాలను నుంచి వలస వచ్చిన బాతుల పెంపకందారులు ఉదయం వేళల్లో బాతులను మేతకు తీసుకెళ్తుండగా.. మధ్యాహ్న వేళ నీటి కాల్వల్లో వదులుతున్నారు. ఆదివారం మండలంలోని ముక్తాపూర్ గ్రామంలోని వరద కాలువలో కొద్దిపాటి నీరు ఉండడంతో బాతులు జలకాలాటలు ఆడుతున్నాయి.

భువనగిరిలో భారీ వర్షం

భువనగిరి : జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో సుమారు అరగంటపాటు వర్షం కురవడంతో పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

చిప్పలపల్లి రాజు మృతికి సంతాపం

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి రాజు(40) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆదివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా దుక్కుల దున్నకం



ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు

ఆత్మకూరు(ఎం) : మండలంలో ఇటీవల కురిసిన వ ర్షాలతో రైతన్నలు సాగుకు సమాయత్తమవుతున్నారు. సేద్యం పనులు ముమ్మరం చేశారు. గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వర్షం పడటంతో రైతులు పత్తి విత్తనాలను విత్తుకోవడానికి ముందస్తుగా ట్రాక్టర్ల ద్వార దుక్కులు దునుకుంటున్నారు. ఇలా మండలంలోని ఆయా గ్రామాల్లోని పలువురు రైతులు పొలం పనుల్లో బిజీబిజీగా ఉంటున్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



ఆలేరురూరల్ : ఎన్నికల సిబ్బందికి సామగ్రి అందజేస్తున్న అధికారులు



తుర్కపల్లి : పోలింగ్ స్టేషన్‌కు చేరుకున్న సిబ్బంది



మోత్కూరు : పోలింగ్ బూత్‌కు చేరుకున్న ఎన్నికల సిబ్బంది



ఆలేరు రూరల్ : స్ట్రాంగ్ రూమ్ నుంచి బయటికి తెస్తున్న ఎన్నికల సామగ్రి



భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ సిబ్బంది

భువనగిరి : జిల్లావ్యాప్తంగా సోమవారం జరగనున్న పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం జరగనున్న పోలింగ్ సందర్భంగా జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరగనున్న పోలింగ్ కోసం మొత్తం 53 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది ఏర్పాట్లు చేసుకున్నారు.

యాదగిరిగుట్ట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరగనున్న పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటిలో 14 పోలింగ్ బూత్‌లు.. మండలంలో 35, గుండాలలో 35, మోటకొండూర్ మండలంలో 29, బొమ్మలరామారం మండలంలో 40, రాజాపేట మండలంలో 40, ఆత్మకూరు(ఎం) మండలంలో 34, ఆలేరు మున్సిపాలిటీ, మండలం కలిపి 41 , తుర్కపల్లిలో 39 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు.

మోత్కూరు : మండలవ్యాప్తంగా సోమవారం జరగనున్న పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 31 పోలింగ్ బూత్‌ల పరిధిలో 27, 074 మంది ఓటర్లు ఉన్నారు మున్సిపాలిటీ పరిధిలో 17 బూత్‌లు, మండల పరిధిలో 14 బూత్‌లు ఉన్నాయి. పట్టణంలోని అంగడీబజార్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 8వ పోలింగ్ బూత్‌లో మోడల్ పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌లకు ఆదివారం చేరుకున్నారు.

ఆత్మకూరు(ఎం): లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో మొత్తం 34 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు పోలింగ్ విధులు ఆదివారం సాయంత్రం పోలింగ్ అధికారులు గ్రామాలకు చేరుకున్నారు. స్థానిక ఎస్ఐ దొమ్మేటి నాగరాజు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

అడ్డగూడూరులో 30పోలింగ్ కేంద్రాలు..

అడ్డగూడూరు : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ శేషగిరిరావు ఆదివారం తెలిపారు. మండలంలో మొత్తం 30 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆదివారం సాయత్రం ఎన్నికలకు సామగ్రితో అధికారులు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.

రామన్నపేటలో..

రామన్నపేట : లోక్‌సభ ఎన్నికలకు అధికారులు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 59పోలింగ్ కేంద్రాల్లో ఒక్కో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారితోపాటు నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించారు. షామియానాలను మంచినీటిని, ప్రథమ చికిత్సకు అవసరమైన కిట్లను, వీల్‌ఛైర్లను అందుబాటులో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తును నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలింపు

ఆలేరురూరల్ : మండలం కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ నుంచి ఆదివారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని సిబ్బందికి అందజేశారు. నియోజకవర్గంలోని 309 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 36 రూట్‌లలో రూట్‌కు రెండు చొప్పున వాహనాలను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో మొత్తం 41 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

సంస్థాన్ నారాయణపురం: లోక్‌సభ ఎన్నికలకు మండలంలో 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఆదివారం సాయంత్రం ఎన్నికల సామగ్రితో ఎన్నికల సిబ్బంది ఆయా గ్రామాలకు చేరుకున్నారు. పుట్టపాక పరిధిలోని ఆవాస గ్రామం సాయిగోనిబావిలో నూతనంగా 208 మంది ఓటర్లతో నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని 98పోలింగ్ కేంద్రాన్ని ఆదర్శ పోలింగ్ కేంద్రంగా, 104వ పోలింగ్ కేంద్రాన్ని మహిళా పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు.

75పోలింగ్ కేంద్రాలు..

చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా సోమవారం జరగనున్న లోకసభ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో 75పోలింగ్‌స్టేషన్లు , 44లొకేషన్లు ఉండగా వాటిని 7రూట్లుగా విభజించారు. మండలవ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లలో సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించారు. పట్టణ కేంద్రంలోని ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆదర్శ, మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మోటకొండూర్‌లో..

మోటకొండూర్ : మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశామని ఎంపీడీవో జ్యోతి ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. మండల వ్యాప్తంగా 20,710మంది ఓటర్లు ఉండగా 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సామగ్రితో అధికారులు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా సోమవారం జరగనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..మండలంలో 40 పోలింగ్ కేంద్రాల్లో నాగినేనిపల్లి గ్రామంలో యూత్ మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు మౌలిక వసతులు, వికలాంగులకు, వృద్ధులకు సహాయకులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గుండాలలో..

గుండాల: మండలంలోని 20 గ్రామాల్లో 35 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌లలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా సోమవారం జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశామని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం తెలిపారు. మండలంలో మొత్తం 50 పోలింగ్ బూత్‌లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

63 మంది బైండోవర్..

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు భువనగిరి, చౌటుప్పల్ ఏసీపీలు రవికిరణ్, మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక సీఐ, 8మంది ఎస్ఐలు, 70 పోలీస్‌సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన కప్రాయిపల్లి, పిలాయిపల్లి, శివారెడ్డిగూడెంలో కేంద్ర బలగాలతో ప్రత్యేక బందోబస్తు చేశామన్నారు. అలాగే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు మండల వ్యాప్తంగా 63 మందిని బైండోవర్ చేశామని పేర్కొన్నారు. ఆరు రూట్లలో మొబైల్ టీమ్‌లు, సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఒక సైకిల్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

వలిగొండ : మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలాన్ని 7 సెక్టార్లుగా విభజించి ఒక్కొక్క సెక్టార్‌కు సెక్టార్ ఆఫీసర్ ను నియమించినట్లు తెలిపారు.ఓటర్ల కోసం గ్రామాల వారీగా మొత్తం 85 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, ఓటర్లకు ఎండ నుంచి రక్షణ కోసం టెంట్ సౌకర్యం కల్పిస్తున్నట్లుగా తెలిపారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

తుర్కపల్లి: పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పోలింగ్ ఆఫీసర్ దేశ్యానాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో 39 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరుగురు సెక్టర్ ఆఫీసర్లు, ఆరుగురు రూట్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు.

40 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు



రాజాపేట : పోలింగ్ స్టేషన్‌కు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

రాజాపేట : మండలంలోని పోలింగ్ కేంద్రాలకు ఆదివారం ఎన్నికల సామగ్రిని చేరవేశారు. మండల పరిధిలో 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 40 మంది ప్రొసైడింగ్ ఆఫీసర్లు, 40 మంది అసిస్టెంట్ ప్రొసైడింగ్ ఆఫీసర్లు, 160 మంది అసిస్టెంట్లను, 5గురు సెక్షన్ ఆఫీసర్లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ దామోదర్ తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.



గుండాల : ఎన్నిక సామగ్రితో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది



ఆత్మకూరు(ఎం) : పారుపల్లిలోని పోలింగ్ బూత్‌కు చేరుకున్న అధికారులు



వలిగొండ : సామగ్రిని సరి చూసుకుంటున్న ఎన్నికల సిబ్బంది



ఆత్మకూరు(ఎం): పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఎన్నికల సిబ్బంది



అడ్డగూడూరు : పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు



మోటకొండూర్ : ఎన్నికల సామగ్రితో ఎన్నికల సిబ్బంది



రామన్నపేట : పోలింగ్ కేంద్రం వద్ద నీడ కోసం ఏర్పాటు చేసిన టెంటు

ఎన్నికల సామగ్రి పంపిణీ ఏర్పాట్లు పరిశీలన



ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆలేరురూరల్ : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆదివారం కలెక్టర్ హనుమంత్ కె జెండగే, డీసీపీ రాజేష్ చంద్ర వేర్వేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

మర్రిగూడ: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలో మొత్తం 34 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 30289 ఉండగా అందులో 14967 మంది పురుషులు, 15,322 మంది స్త్రీలు ఉన్నారన్నారు. పోలింగ్ సమయం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

ఎన్నికల విధుల్లో గుండెపోటుతో వ్యక్తి మృతి

వలిగొండ: లోక్‌సభ ఎన్నికల విధుల్లో ఉండగా.. గుండెపోటుతో వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన హైదరాబాద్‌లో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి నర్సింహ(43) హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో గల మైనార్టీ బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆదివారం ఆయన హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రానికి వెళ్లి వాటిని తీసుకుని వాహనంలో ఆయనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. ఈ క్రమంలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడే ఉన్న సిబ్బంది గమనించి వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వికసించిన మే పుష్పాలు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో ఎలిమినేటి లక్ష్మి, నగేష్ దంపతుల ఇంటి పెరటిలో మే పుష్పాలు వికసించాయి. మే పుష్పాలను స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. మే నెలలో మాత్రమే వికసించడం ఈ పుష్పాల ప్రత్యేకత.



తల్లిని మించిన దైవం లేదు



సావిత్రమ్మను సన్మానిస్తున్న కుమారులు, వాసవి క్లబ్ సభ్యులు

చౌటుప్పల్ : తల్లిని మించిన దైవం లేదని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రతినిధులు డాక్టర్ ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత, వనం మమత, ముటుకుల్లోజు నీరజ, బొబ్బిళ్ల సంధ్య, రేవతి, జయ, కీర్తన, ఝాన్సిరాణి, నీరజ, నవనీత, పారిజాత, శారద, సంధ్య, నిఖిత, జ్యోతి, పుష్ప, శ్రీలత, స్వప్న, యమున, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో మదర్స్ డేను ఘనంగా నిర్వహించారు. గజవెల్లి సావిత్రమ్మకు ఆమె కుమారులు పాదపూజ నిర్వహించి సన్మానించారు. మహిళలకు గొడుగులు, చీరలు, బిస్కెట్లు, మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గజవెళ్ళి సత్తయ్య, బిక్కుమళ్ళ రవీందర్, కోశాధికారి యాదయ్య, కృష్ణయ్య, సాంబమూర్తి, వెంకటరమణ, వేణు, నగేష్, జానభాయి, ప్రసన్న, రత్నమాల, వరలక్ష్మి, ఇందిర, లావణ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి నివాళి

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కేశిడి దేవిరెడ్డి ఇటీవల మృతి చెందారు. దీంతో అతడి చిత్రపటానికి ఆదివారం తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, డీసీసీబీ మాజీ చైర్మన్ సోమిరెడ్డి, పాలకుర్తి రాజయ్య, కేశిడి రవీందర్‌రెడ్డి, బత్తుల శ్రీను, సుంకరి జనార్దన్, రజనీకాంత్, కందుకూరి లక్ష్మయ్య, శాగంటి రాములు, సాయి పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

భువనగిరి : పట్టణంలో సోమవారం జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పట్టణంలో రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన 65పోలింగ్ బూత్‌లో ఈ మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని 146వ పోలింగ్ బూత్‌ను అధికారులు మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

ఆదర్శ, మహిళా పోలింగ్ కేంద్రాలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలో ఆదర్శ, మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సంస్థాన్ నారాయణపురంలోని 98వ పోలింగ్ కేంద్రాన్ని ఆదర్శ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించినారు ఈ కేంద్రంలో 1175 మంది ఓటర్లుండగా, ఇందులో 591మంది పురుషులు, 584 మంది మహిళలున్నారు. సంస్థాన్ నారాయణపురంలోని 104వ పోలింగ్ కేంద్రాన్ని మహిళా పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో ఎన్నికల సిబ్బంది మొత్తం మహిళలే ఉన్నారు. కేంద్రంలో 822 మంది ఓటర్లుండగా ఇందులో 410మంది పురుషులు, 412 మంది మహిళలు ఉన్నారు.



సంస్థాన్ నారాయణపురంలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రం



చౌటుప్పల్‌లో ఆదర్శ పోలింగ్ కేంద్రం



సంస్థాన్ నారాయణపురంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రం